క్లుప్తంగా

పంచాయతీ కార్యదర్శి ఎస్జీటీగా ఎంపిక



చండంపేట : నేరెడుగొమ్ము మండలంలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన భూషరాజు నిరంజన్ డీఎస్సీ ఫలితాల్లో ఎస్జీటీగా ఎంపికయ్యాడు. నిరంజన్ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వర్తిస్తూనే డీఎస్సీకి సిద్ధమయ్యాడు. ఈ క్రమంలో ఎస్జీటీ సాధించడంపై తన ఆనందాన్ని వ్యక్తం చేశాడు. అలాగే డిగ్రీ లెక్చరర్ కావడమే తన ధ్యేయమని పేర్కొన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ



మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

వేములపల్లి(మాడుగులపల్లి) : మాడుగులపల్లి మండలంలోని ఆగామోత్కూర్ గ్రామానికి చెందిన మాజీ మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు మిరియాల మధుసూదన్ తల్లి మిరియాల వజ్రమ్మ మంగళవారం మృతిచెందింది. మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు ఆ గ్రామానికి చేరుకొని వజ్రమ్మ మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట జెడ్పీ మాజీ కోఆప్షన్ మెంబర్ ఎండీ మోసిన్‌అలీ, బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, జెర్రిపోతుల రాములుగౌడ్, ఇంద్రారెడ్డి, కోటిరెడ్డి, నరేందర్‌రెడ్డి, వెంకటచారి, మారుతి వెంకట్‌రెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

బీజేపీ విజయోత్సవ ర్యాలీ



స్వీట్లు తినిపించుకుంటున్న బీజేపీ నాయకులు, కార్యకర్తలు

మిర్యాలగూడ టౌన్ : హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ హ్యాట్రిక్ విజయం సాధించడంపై హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం రాత్రి మిర్యాలగూడలో బీజేపీ శ్రేణులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు తుమ్మలపల్లి హన్మంతరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాస్‌రావు, జిల్లా ఉపాధ్యక్షుడు పురుషోత్తంరెడ్డిలు తదితరులు పాల్గొన్నారు.

లిఫ్ట్ పథకాన్ని రద్దుచేయాలని వినతి



చింతలపాలెం తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న రైతులు

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : చింతలపాలెం మండలంలోని వెల్లటూరు వద్ద నిర్మించ తలపెట్టిన ఎంబీసీ ఎత్తిపోతల పథకాన్ని రద్దు చేయాలని భూ నిర్వాసిత రైతులు కోరారు. ఈ మేరకు రైతులు మంగళవారం చింతలపాలెం తహసీల్దార్ కార్యాలయం వద నిరసన తెలిపి తహసీల్దార్ సురేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. భూనిర్వాసిత రైతులను సంప్రదించకుండా గత ప్రభుత్వం లిఫ్ట్ నిర్మించాలని తలపెట్టిందని, దీంతో రైతులు తమ విలువైన భూములను కోల్పోవాల్సి వస్తుందన్నారు. రైతులకు అవసరం లేని లిఫ్ట్ నిర్మాణాన్ని మానుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో రైతులు లక్ష్మారెడ్డి, కొండారెడ్డి వెంకటరెడ్డి, బాలనర్సింహ, వెంకటాచారి, మౌలాలి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు పరిశీలించిన ఆర్డీఓ

చండూరు : గట్టుప్పల్ మండల పరిధిలోని తేరట్‌పల్లి గ్రామంలో 30 ఏళ్ల క్రితం పేదలకు అందించేందుకు ఆనాడు ప్రభుత్వం 7 ఎకరాలకుపైగా భూమిని కొనుగోలు చేసింది. అధికారుల నిర్లక్ష్యం ఫలితంగా లబ్ధిదారులకు పట్టాలు ఇచ్చారే కానీ ఇళ్ల స్థలాల హద్దులు చూపించలేదు. హద్దులు చూపించాలని కోరుతూ లబ్ధిదారులు ఇటీవల కలెక్టర్, ఆర్డీఓ, తహసీల్దార్‌లకు వినతిపత్రాలు ఇస్తూ వస్తున్నారు. దీంతో ఆర్డీఓ సుబ్రహ్మణ్యం మంగళవారం ఆ స్థలాన్ని పరిశీలించారు. కొంత మంది భూమిని ఆక్రమించుకున్నారని, వెంటనే సర్వే చేసి రికార్డు మేరకు భూమి హద్దులు నిర్ణయించాలని తహసీల్దారు రాములుకు ఆర్డీఓ సూచించారు. సర్వే అనంతరం లబ్ధిదారులకు పట్టాల పంపిణీ, హద్దులు చూపించనున్నట్లు తహసీల్దారు రాములు తెలిపారు.

మార్కెట్ కమిటీ నియామకమెప్పుడో..

- కొన్నేళ్లుగా భర్తీ కాని మిర్యాలగూడ మార్కెట్ పాలకవర్గం
- పోటీలో అన్ని వర్గాల నాయకులు

మిర్యాలగూడ : మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటీ(అవంతీపురం) నియామకం ఇప్పట్లో అయ్యే అవకాశం కనిపించడం లేదు. రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం నెల రోజుల వ్యవధిలోనే గత కమిటీలను జీఓ 122 ద్వారా పూర్తిగా రద్దు చేశారు. ఆ తరువాత ఆయా మార్కెట్ కమిటీలకు రిజర్వేషన్లను ఖరారు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవత్సరం అవుతున్నా ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 21 మార్కెట్ కమిటీలు ఉండగా దాదాపు అన్ని పాలకవర్గాల నియామకాలు పూర్తికావొస్తున్నప్పటికీ మిర్యాలగూడ మార్కెట్ కమిటీకి మోక్ష కలగడం లేదు. ఉమ్మడి జిల్లాలోనే అతి పెద్ద మార్కెట్‌గా పేరొందిన మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటీ(అవంతీపురం)కు తీవ్ర పోటీ నెలకొనడం కారణంగా కమిటీని ఎంపిక చేయడంలో జాప్యం జరుగుతుందని ప్రచారం జోరుగా జరుగుతుంది.

పెరుగుతున్న ఆశావహులు...

మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటీకి ముందు నుంచి ప్రధాన డిమాండ్‌గా మారింది. మిర్యాలగూడ, దామరచర్ల, అడవిదేవులపల్లి, వేములపల్లి, మాడుగులపల్లి వరకు పరిధిలో ఉన్న ఈ మార్కెట్ కమిటీకి చైర్మన్ పదవి కూడా ఎమ్మెల్యే పదవితో సమానంగా ఉంది. దీంతో ఈ పదవికి తీవ్ర పోటీ నెలకొంటుంది. ప్రస్తుతం మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటీ పదవిని జనరల్ మహిళకు రిజర్వ్ చేయగా ఆ పదవి కోసం చాలా మంది పోటీ పడుతున్నారు. ఆ సామాజిక వర్గమే కాకుండా బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలు కూడా పోటీ పడుతుండడంతో పాలకవర్గాన్ని ఎంపిక చేయడంలో ఆలస్యమవుతుంది. ఇప్పటికే సంవత్సర కాలం గడిచిపోయిందని ఎవరికో ఒకరికి అవకాశం ఇస్తే వచ్చేసారి ఇంకో వర్గానికి అవకాశం దక్కేదని పలువురు చర్చించుకుంటున్నారు.



మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్

రైతులతోపాటు వ్యాపారుల పోటీ..

మార్కెట్ కమిటీ పాలకవర్గంలో రైతులతోపాటు వ్యాపారులు కూడా పదవులు దక్కుతున్నారు. చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను రైతు కుటుంబం నుంచి వచ్చిన వారికి అవకాశం ఇవ్వాలని ప్రధాన డిమాండ్ ఉన్నప్పటికీ కొన్ని సందర్భాల్లో వ్యాపారవర్గాలకు కూడా చైర్మన్ పదవిని కట్టబెట్టిన సందర్భాలు ఉన్నాయి. కమిటీ డైరెక్టర్లలో అన్ని మండలాలకు చెందిన రైతులకు అవకాశం ఇవ్వడంతోపాటు కమీషన్ మర్చంట్స్, రైస్ మిల్లుల తరుపున వారికి కూడా డైరెక్టర్లను కేటాయించే అవకాశం ఉంది. కాని ప్రస్తుతం చైర్మన్, వైస్ చైర్మన్ పదవులకు అన్ని సామాజిక వర్గాలకు చెందిన నాయకులు పోటీ పడుతున్నారు. ప్రధానంగా కాంగ్రెస్‌లో మొదటి నుంచి పనిచేసిన వారితోపాటు ఇతరులు కూడా పోటీ పడుతున్నారు. రైతుల శ్రేయస్సు కోసం పనిచేసే చైర్మన్ పదవిని రైస్‌మిల్లుల తరుపున ఒక మిల్లర్ చైర్మన్ పదవి ఇవ్వాలని కోరడంతో పట్టణ ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

యువతను క్రీడలవైపు మళ్లించాలి



వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ : నేటి సమాజంలో క్రీడలు అంతరించిపోతున్నాయని, యువతను క్రీడల వైపు మళ్లించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడల వల్ల యువకుల్లో మానసిక ఉల్లాసంతోపాటు శారీరక దారుఢ్యం అలవరుడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సైకిలాబ్‌నాయక్, నూకల వేణుగోపాల్‌రెడ్డి, నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

క్షేత్రపాలకుడికి ఘనంగా ఆకుపూజ

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో గల శ్రీఆదివరహ లక్ష్మీనర్సింహ వేణుగోపాల స్వామి ఆలయంలో మంగళవారం అర్చకులు ఆంజనేయస్వామికి ఆకుపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం సుప్రభాతసేవ, ఆరాధన, మంగళాశాసనం, ఆంజనేయస్వామికి పంచామృతాలు, 108తమలపాకులతో పలు పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి లక్ష్మణరావు, అర్చకులు హరీష్‌కుమార్‌చార్యులు, ఆలయ సిబ్బంది యరగాని కిరణ్‌గౌడ్, గోవిందరెడ్డి, రమేష్, ఉపేందర్ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్‌రూరల్ : పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

ఘనంగా ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి జన్మదినం



సాగర్ ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డిని, కాంగ్రెస్ నాయకుడు మిట్టపల్లి వెంకటేశ్‌ను సన్మానిస్తున్న అభిమానులు

త్రిపురారం : నిడమనూరు, త్రిపురారం మండల కేంద్రాల్లోని ప్రధాన సెంటర్‌లో ఆయా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పేదలకు పండ్లు పంపిణీ చేశారు. పలు ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షుడు ముడిమళ్ల బుచ్చిరెడ్డి, అంబటి సోమన్న, బుసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ధనావత్ భారతీ, భాస్కర్ నాయక్, ఆలంపల్లి జానయ్య, బిట్టు రవి, యూత్ అధ్యక్షుడు పీటీ రవి, అనుముల నర్సిరెడ్డి, అనుముల వెంకట్ రెడ్డి, సైదులు, పీటీ శ్రీనివాస్, అమరేందర్ రెడ్డి, మహిళ అధ్యక్షురాలు పద్మ, గట్టు యాదగిరి, సలికంటి బాలకృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, రవి కుమార్ నాయక్, హుస్సేన్, ఎస్టీ అధ్యక్షుడు దనావత్ వెక్రటాం నాయక్, మాదా దనలక్ష్మీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వేములపల్లి (మాడుగులపల్లి): నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి జన్మదిన వేడుకలను మాడుగులపల్లి మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్‌రెడ్డి కేక్‌ను కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. నాగార్జునసాగర్ : సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం హిల్‌కాలనీలోని తన నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్టీ నాయకులు, అభిమానుల మధ్యలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు, ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు.

ఆనంద్ సరస్వతిని కఠినంగా శిక్షించాలని ర్యాలీ

మిర్యాలగూడ టౌన్ : అంతిమ ప్రవక్త హజరత్ మహ్మద్(సల్లల్లాహు అలైహి వసల్లం)పై అనుచిత వ్యాఖ్యలు చేసిన యతి నర్సింగ్ ఆనంద్ సరస్వతిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ జమైతే ఉల్మాయో హింద్ ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. చిన్న మసీదు నుంచి రాజీవ్ చౌక్ మీదుగా జాతీయ పతాకాలను పట్టుకొని భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రవక్త జీవితాన్ని మస్తైనీతారులు ఆదర్శ జీవితమన్నారు. ఈ కార్యక్రమంలో ముఫ్తీ మొహమ్మద్ ఇమ్రాన్, ముఫ్తీ సలీం ఇస్తాక్, మౌలానా ఇద్రిస్, మిలాద్ కమిటీ అధ్యక్షులు ఎంఏ సమీఖాద్రీ, ఎఐఎంఐఎం జిల్లా సహాయ కార్యదర్శి సయ్యద్ ఫారూఖ్, కౌన్సిలర్లు సలీం, జానీ, మోయిజ్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఎస్‌కె అజహర్, అఫ్జల్‌చ, బీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ షోయబ్, బీఆర్‌ఎస్ పట్టణ కార్యదర్శి ఎండీ గయాస్, అవాజ్ కమిటీ నాయకులు ఎండి అంజద్, బీఎంపీ పట్టణ అధ్యక్షులు ఎండీ మెహ్సిన్, ఫర్వేజ్, సమీర్, సోహెల్, వదూద్, జావీద్ పాల్గొన్నారు.



సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న ముస్లింలు

పీహెచ్‌సీలో బతుకమ్మ సంబరాలు



త్రిపురారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న వైద్యసిబ్బంది

త్రిపురారం : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యసిబ్బంది మంగళవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తీరొక్క పూలతో పేర్చి బతుకమ్మలతో పాటలు పాడుకుంటు సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ శంకర్ నాయక్, పుట్ట గోపాల్ రెడ్డి ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఐకేపీ కేంద్రాల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేస్తాం

మిర్యాలగూడ : ఈనెల 15 నుంచి మండలంలోని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేయనున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అవసరమైన మౌలిక వసతులు ఏర్పాటు చేయనున్నట్లు ఏడీఏ దేవ్‌సింగ్ తెలిపారు. మంగళవారం మిర్యాలగూడ రైతు వేదికలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసరమైన తాగునీటి వసతి, టెంట్లు, బాత్‌రూమ్‌లు, విద్యుత్ ఏర్పాటుతో పాటు వెయింగ్, మాయిశ్చర్ మిషన్లను అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. రైతులు తమ ధాన్యాన్ని 17శాతం తేమ ఉండేలా కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలన్నారు. సన్నరకం వరి ధాన్యానికి క్వింటాకు రూ.2320, సాధారణ రకానికి రూ.2300తోపాటు ప్రతి క్వింటాకు ప్రభుత్వం ప్రకటించిన విధంగా రూ.500 బోనస్‌ను అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శేషగిరిశర్మ, ఏఓ సైదానాయక్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం సేకరణలో ఇబ్బందులు ఉండొద్దు

త్రిపురారం : ధాన్యం కొనుగోలు సమయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని నిడమనూరు మండల ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం నిడమనూరు మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో వరి ధాన్యం సేకరణలో అధికారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మరి కొద్ది రోజుల్లో వరి కోతలు ప్రారంభమయ్యే అవకాశం ఉన్నందున సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రభుత్వం అందించే రూ.500 బోనస్‌తో ఐకేపీ కేంద్రాలకు భారీగా ధాన్యం వచ్చే అవకాశం ఉంటుందన్నారు. ఖాళీ బస్తాలు, రవాణకు లారీలు సమకూర్చుకునే విధానంపై ఆరా తీశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేష్, వ్యవసాయాధికారి మునికృష్ణ, ఏపీఎం లక్ష్మీనరసింహ, సెక్రటరి చందర్‌రావు, పీఎసీఎస్ సీఈఓ జానయ్య తదితరులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ : సమావేశంలో మాట్లాడుతున్న ఏడీఏ దేవ్‌సింగ్



త్రిపురారం : నిడమనూరులో సమావేశంలో పాల్గొన్న అధికారులు

కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు స్థల పరిశీలన

అడవిదేవులపల్లి : వానాకాలంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసేందుకు కావాల్సిన స్థలాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంఎస్‌ఓ, మండల ప్రత్యేక అధికారి ఆర్. దస్రునాయక్ ఇన్‌చార్జ్ ఎంపీడీఓ ఎండీ మొహసిన్ బిన్ అహ్మద్‌తో కలిసి పరిశీలించారు. అనంతరం మండల స్థాయి అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి సన్నరకం, దొడ్డు రకం వేర్వేరుగా కొనుగోలు చేసేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రం కోసం స్థలాన్ని పరిశీలించినట్లు తెలిపారు. ముందుగా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి ఓపీని పరిశీలించి రోగుల వివరాలు, వైద్యం అందించే విధానాన్ని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో ఏపీఎం శేషయ్యలతో పాటు సిబ్బంది తదితరులు ఉన్నారు.



అడవిదేవులపల్లి : మాట్లాడుతున్న ఎంఎస్‌ఓ

చర్మకారులకు నిత్యావసర సరుకులు అందజేత



చర్మకారులకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేస్తున్న నాయకులు

హాలియా : సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని పీఆర్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మందా సైదులురావు గౌతమ్ సహకారంతో మంగళవారం పట్టణంలోని నిరుపేద చర్మకారులకు నెలకు సరిపడా నిత్యావసర వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ అనుముల మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కాకునూరి నారాయణ గౌడ్ ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గౌనీ రాజా రమేష్ యాదవ్, నాయకులు సైదులు, తక్కెళ్లపల్లి సైదులు, గడ్డం రమణయ్య, వర్కాల శ్రీనివాస్‌రెడ్డి, పాంపాటి శ్రీనివాస్, ముజ్జా శ్రీహరి, మస్తాన్‌రావు, దాతమందా సైదులురావు గౌతమ్, పేరూరి గౌస్, యడవెల్లి రంజిత్, గార్లపాటి చిన్న శేఖర్, ఊరే వెంకన్న తదితరులు ఉన్నారు.

ఊరేగింపుల్లో డీజేలకు అనుమతి లేదు

హుజూర్‌నగర్ : దేవిశరన్నవరాత్రి ఉత్సవాలు, ఊరేగింపుల్లో డీజేలకు అనుమతి లేదని ఎస్‌ఐ ముత్తయ్య తెలిపారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని మాధవరాయినిగూడెంలో దుర్గామాత విగ్రహం వద్ద శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నవరాత్రి ఉత్సవాలను, దసరా పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. దుర్గామాత నిమజ్జనం ఊరేగింపుల్లో డీజేలకు అనుమతి లేదని, నిబంధనలు ఉల్లంఘించినా, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

గ్రంథాలయానికి ప్రహరీ నిర్మించరూ!



ప్రహరీ లేని గ్రంథాయం ఇదే..

డిండి: మండల కేంద్రంలోని గ్రంథాలయ భవనానికి ప్రహరీ లేక పోవడంతో ఆవరణలో కుక్కలు, పందులు సంచరిస్తున్నాయి. దీంతో గ్రంథాలయానికి వచ్చే పాఠకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రంథాలయాభివృద్ధికి దాతలు ముందుకు రావాలని పలుమార్లు ఆ శాఖాధికారులు ప్రకటనలు చేసినప్పటికీ ఎవరూ ముంఉదకు రాకపోవడంతో ప్రహరీ నిర్మాణం జరగడం లేదని పలువురు యువకులు పేర్కొంటున్నారు. సంబంధిత ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి గ్రంథాలయానికి ప్రహరీ నిర్మించాలని కోరుతున్నారు.

పీఆర్‌టీయూ రాష్ట్ర కార్యవర్గంలో పలువురికి చోటు







పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా ఎన్నికైన పాశం శ్రీనివాస్‌రెడ్డి, మారెడ్డి వెంకట్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి

మిర్యాలగూడ టౌన్ : పీఆర్‌టీయూ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో మిర్యాలగూడ పట్టణానికి చెందిన గుత్తికొండ సుదర్శన్‌రెడ్డిని రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తన ఎన్నికకు అన్ని విధాలుగా సహకరించిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

పీఆర్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పరమేష్

పీఆర్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పట్టణానికి చెందిన రాపోలు పరమేశ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం హైదరాబాద్‌లోని శామీర్‌పేటలో నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో సంఘం ప్రకటించింది. తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

గుర్రంపోడు : పీఆర్‌టీయూ రాష్ట్ర కార్యవర్గంలో పెద్దవూర మండలంలో పలువురికి స్థానం లభించింది. హైద్రాబాద్‌లో మంగళవారం నిర్వహించిన రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా పాశం శ్రీనివాస్‌రెడ్డి, కేసాని జయప్రకాశ్‌రెడ్డి, బి. రమేష్ బాబు, మారెడ్డి వెంకట్‌రెడ్డి, కందిమళ్ల కృష్ణారెడ్డి, రాష్ట్ర మహిళా కార్యదర్శిగా విజయలక్ష్మి, రాష్ట్ర కార్యదర్శులుగా పత్తిపాటి తిరుమల్‌రావు, పెరుమాళ్ల వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా అలుదాసు వెంకయ్య, పాదిల యాదగిరిలు ఎన్నికైనారు. రాష్ట్ర బాధ్యులుగా ఎన్నికైన వారికి మండల పీఆర్‌టీయూ అధ్యక్ష కార్యదర్శులు ఎండీ గౌస్‌మొయినుద్దీన్, వద్దిరెడ్డి మధుసూదన్‌రెడ్డిలు శుభాకాంక్షలు తెలిపారు.

పెద్దవూర మండలం నుంచి ..

పెద్దవూర : పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా మండలంలోని ఏనిమీదిగూడెంకు చెందిన వడ్లపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఎస్‌ఎన్‌ఆర్ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన ఆ సంఘం 35వ రాష్ట్ర మహాసభల్లో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.



రాపోలు పరమేష్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు

హాలియా : పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర నూతన కార్యవర్గంలో అనుముల మండల ఉపాధ్యాయులకు చోటు దక్కడం పట్ల ఆ సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు మంచికంటి మధు, చెన్ను వెంకట్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా అనుముల మండలంలోని పులిమామిడి హైస్కూల్‌లో స్కూల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న కొలు శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా చల్మారెడ్డిగూడెం జీహెచ్‌ఎంగా పని చేస్తున్న ఎం ప్రకాశ్, రాష్ట్ర కార్యదర్శిగా నోవా, మహమ్మద్ ముస్తఫా, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా పెనుగొండ సుబ్బారా నియమితులైయ్యారు. నూతన కార్యవర్గ సభ్యులను ఆ సంఘం అనుముల మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు మంచికంటి మధు, చెన్ను వెంకట్‌రెడ్డి అభినందించారు.

కొనసాగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాలు



గుర్రంపోడు : పూజలు చేస్తున్న భక్తులు



త్రిపురారం : అన్నదానం చేస్తున్న నిర్వాహకులు



కొండమల్లేపల్లి : మహాలక్ష్మి అలంకరణలో అమ్మవారు



అడవిదేవుపల్లిలో..

చేతబడులను ప్రజలు నమ్మొద్దు

కనగల్: మండల పరిధిలోని లింగాలగూడెంలో బాణామతి, చేతబడితో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని పత్రికల్లో కథనాలు రావడంతో జన విజ్ఞాన వేదిక జిల్లా మాజీ అధ్యక్షుడు వద్దిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి మంగళవారం గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల్లో మూఢనమ్మకాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల బలహీనతలను సొమ్ము చేసుకోవడం కోసం కొంతమంది అమాయక ప్రజలను ఎంచుకొని భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో దగ్గుపాటి విమల, రాఫెల్, జంజరాల సైదులు, పోలీసులు పాల్గొన్నారు.